క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో 2023– 2024 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుంచి 10వ తరగతిలో చేరేందుకు ఫిబ్రవరి 15వ తేదీలోగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసిన పత్రాలను గడ్డిపల్లి పాఠశాలలో అందజేయాలని కోరారు. ఏప్రిల్ 8వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు తెలంగాణ ఎంఎస్ వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

హనుమంతుడికి పుష్పాలంకరణ



పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు, భక్తులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం మహానివేదన, తీర్థ ప్రసాద వితరణ గావించారు. అనంతరం దాతల సహకారంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు కనమర్లపూడి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, గాలి శ్రీనివాస్ గౌడ్, ఉదయలక్ష్మి, చిలకరాజు వీరస్వామి, అనంతం, శివకుమార్, తేజశ్రీ, ఎర్ర నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీఓ శాంతకుమారితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ సాయిరాం, ఏపీఎం సౌజన్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

19న చిట్యాలలో ఎమ్మార్పీఎస్ సదస్సు



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ సైదులు

నడిగూడెం : చిట్యాలలో ఈ నెల 19న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బొజ్జ సైదులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ దున్నా అభిమన్యు, పందిటి నవీన్‌కుమార్, దున్నా గోపి, గంటెపంగు నవీన్, జి.నమృత్, రాజా, వంశీ, సాయి, సుధాకర్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న మిత్రులు

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన చెరువుపల్లి శ్రీనివాస్ (ఆసీఫ్‌నగర్ సీఐ) పుట్టినరోజు సందర్భంగా ఆయన మిత్రులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేమూరి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్ మిత్రబృందం పాలంపల్లి వెంకటరామయ్య, బొమ్మ చినవెంకన్న, కారింగుల సైదులు, గంగూరి సంతోష్‌కుమార్, చెరువుపల్లి శ్రీనివాస్, చెరువుపల్లి లింగయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

జనచైతన్య ట్రస్ట్ చేయూత

హుజూర్‌నగర్ : పట్టణంలోని తిలక్‌నగర్ కాలనీకి చెందిన అమరబోయిన కామయ్య ఇటీవల మృతి చెందారు. కాగా మంగళవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వారు 15 కేజీల నూనె డబ్బాను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ఎత్తిపోతల నిర్వహణ

- చివరి ఆయకట్టుకు పూర్తిస్థాయిలో అందని సాగునీరు
- ఆందోళనలో రైతాంగం
- సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది



మునగాల వద్ద ఎడమకాలువపై ఏర్పాటు చేసిన ఎల్- 33 ఎత్తిపోతల పథకం



ఎత్తిపోతల పథకంలోని మోటార్లు

మునగాల : సాగర్ ఎడమ కాలువపై నిర్మించిన పలు ఎత్తిపోతల పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో ఈ పథకాల కింద ఉన్న చివరిభూములకు సాగు నీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. మునగాల మండల పరిధిలో సాగర్ ఎడమ కాలువపై కొక్కిరేణి, గణపవరం, మునగాల, బరాఖత్‌గూడెం గ్రామాల వద్ద ఎల్- 30, 31, ఎల్- 32, ఎల్- 33, ఆర్- 9 ఎత్తిపోతల పథకాలను నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించారు. ఈ ఐదు ఎత్తిపోతల పథకాల ద్వారా సుమారు పదివేల ఎకరాల భూమికి సాగునీరు అందాల్సి ఉంది. కానీ, పూర్తిస్థాయిలో నేటికీ నీరందడం లేదు. ఇదిలా ఉండగా ఎడమకాలువపై ఎడమ వైపు నాలుగు ఎత్తిపోతల పథకాలను ఆనాడు సొసైటీల ద్వారా నిర్మించగా, ఆర్- 9 ఎత్తిపోతల పథకాన్ని ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) సంస్థ ద్వారా నిర్మించారు. అయితే కొన్నేళ్ల పాటు సాఫీగా సాగిన ఈ పథకాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిర్వహించింది. అనంతరం 1996 లో టీడీపీ ప్రభుత్వం నీటి సంఘాలకు అప్పగించింది. ఆ తర్వాత కొన్ని రోజులు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటికీ కేవలం మరమ్మతులు, విద్యుత్ బిల్లులు మాత్రమే చెల్లిస్తోంది. పథకాల నిర్వహణకు అవసరమైన సిబ్బంది జీతభత్యాల బాధ్యత మాత్రం రైతులపై పడుతోంది. దీంతో గతంలో ఉన్న సొసైటీ పాలకవర్గం రైతుల వద్ద నుంచి ఎకరాకు రూ.500లు వసూలు చేసి సిబ్బందికి వేతనాల రూపంలో అందజేయాల్సిన పరిస్థితి నెలకొంది.

కత్తిమీద సాములా నిర్వహణ..

ఎత్తిపోతల పథకాల కింద తమ భూములను సాగు చేసుకుంటున్న రైతులు సొసైటీలకు నీటి పన్ను చెల్లించకపోవడంతో సిబ్బందికి పూర్తిస్థాయిలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. సొసైటీలకు ఎత్తిపోతల పథకాల నిర్వహణ కత్తిమీద సాములా తయారైంది. ఇప్పటికైనా ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే పూర్తిస్థాయిలో నిర్వహించి, సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి వేతనాలు అందజేయాలని రైతులు, సిబ్బంది కోరుతున్నారు.

సకాలంలో వేతనాలు అందడం లేదు



నేను గత కొన్నేళ్లుగా ఆర్-9 ఎత్తిపోతల పథకంలో ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. సకాలంలో వేతనాలు అందకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నాను. రైతులు సహకరించి నీటి పన్నును చెల్లిస్తే మాకు వేతనాలు సకాలంలో, పూర్తిస్థాయిలో అందే అవకాశం ఉంది. ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలి.

– దేవరం శ్రీనివాసరెడ్డి, ఆర్- 9 లిఫ్ట్ ఆపరేటర్, మునగాల

నిర్వహణ ఇబ్బందిగా మారింది



ప్రస్తుతం ఎత్తిపోతల పథకాల నిర్వహణ ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం మేజర్ మరమ్మతులు, విద్యుత్ బిల్లులు భరిస్తున్నప్పటికీ రైతులు పూర్తిస్థాయిలో నీటిపన్నులు చెల్లించకపోవడంతో చిన్నచిన్న మరమ్మతులు చేయించడంతో పాటు సిబ్బంది వేతనాలు ఇవ్వకపోతున్నాం.

– మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొక్కిరేణి లిఫ్ట్ చైర్మన్, కొక్కిరేణి

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మనుగడ లేదు

- ఎమ్మెల్యే సైదిరెడ్డి



మఠంపల్లి : పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వరదాపురంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 30 కుటుంబాలు మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో విశ్వనాథుల వెంకటేశ్వర్లు, వల్లపుదాసు అంజయ్య, బొమ్మకంటి నాగులు, శ్రీకాంత్ గౌడ్, మట్టపల్లి, సైదా, రామయ్య, గణేష్, సత్యనారాయణ, సీపీఐ నాయకులు పల్లె చందర్‌రావు, జార్జ్, ఇస్సాక్, జయరాజు తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో పలువురు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కె.దయాకర్, ఎం.ఠాగూర్, ఎం.సతీష్, జె. నరసింహారావు, గోపి, సురేష్, సైదమ్మ, రాంబాబు, వినోద్, రవి, రేణుక తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..

మండలంలోని లింగగిరికి చెందిన కె.విజయలక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.1.25 లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే సైదిరెడ్డి లబ్ధిదారురాలికి అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి ఆహ్వానం..

ప్రభుత్వం నిర్వహించే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హైమావతి, వినోద, సీత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

నడిగూడెం : మండలంలో వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ తాగునీటిని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఇంటింటికి సరఫరా అయ్యేవిధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేసి, పూర్తి స్థాయిలో పేదలకు వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. బీహార్ రాష్ట్రం నుంచి కూలీలు మన ప్రాంతానికి వచ్చి నాట్లు పెడుతున్నారని గర్వంగా చెప్పారు. మండలంలో విద్యుత్, రహదారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వల్లాపురం సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, ఎంపీటీసీ పల్లా నర్సిరెడ్డిలు.. తమ గ్రామంలో ఇళ్ల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చి వివరించారు. అలాగే శ్రీరంగాపురంలో 24 గంటలు వీధిదీపాలు వెలుగుతున్నాయని, విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలి



తొగర్రాయిలో కూలీలతో మాట్లాడుతున్న రాములు

కోదాడరూరల్ : గ్రామాల్లో ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తొగర్రాయి, గణపవరం గ్రామాల్లో పర్యటించి కూలీలతో మాట్లాడారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు పూర్తి కావడంతో ప్రస్తుతం పనులు లేక సుదూరు ప్రాంతాలకు కూలీ కోసం వెళ్తున్నారని అన్నారు. ఆటోలు, ట్రాక్టర్‌లలో ప్రయాణం చేస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి, రూ.600 కూలి చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెలిది పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జానయ్య, రామకృష్ణారెడ్డి, రంజాన్‌బీ, సత్యమ్మ ఉన్నారు.

రేపు వాహనాల వేలం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వేలం పాటను ఈనెల 19న నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

బీఆర్‌ఎస్ సభ దేశ రాజకీయాలకు దిశ

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడలో టీషర్టులను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : రెడ్లకుంటలో మాట్లాడుతున్న ఎంపీపీ కవిత



నేరేడుచర్ల : సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

చిలుకూరు : ఖమ్మంలో బుధవారం జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ దేశ రాజకీయాలకు ఒక దిశ అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం చిలుకూరులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం సభకు చిలుకూరు మండలం నుంచి భారీగా తరలివచ్చి ఖమ్మం సభలో కోదాడ ప్రాంతం సత్తా చాటాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా పని చేసి ఖమ్మం సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, మాజీ ఎంపీపీలు బజ్జూరి వెంకట్‌రెడ్డి, కొండా అన్నపూర్ణ, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సొసైటీ చైర్మన్లు అలసకాని జనార్దన్, బాపం సైదులు, డీఎల్‌డీపీ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, పార్టీ మండల, గ్రామ నాయకులుపాల్గొన్నారు.

50 వేల మంది సిద్ధం..

కోదాడ : ఖమ్మంలో బుధవారం నిర్వహించే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సభ సందర్భంగా తయారు చేయించిన ప్రత్యేక టీషర్టులను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గం నుంచి దాదాపు 50 వేల మంది సభకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యబాబు, అల్తాఫ్ హుస్సేన్, వెంపటి మధుసూదన్, సైదయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, వంటిపులి శ్రీను, సాదిక్, ఉపేందర్, శివాజీ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇంటికొకరిని తరలించాలి

నడిగూడెం : నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడారు. సభకు గ్రామాల నుంచి ఇంటికొకరు చొప్పున ఖమ్మం సభకు తరలించాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత, నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

మోతె : ఖమ్మం పట్టణంలో నేడు జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఖమ్మం సభ వైపు దేశప్రజల చూపు

కోదాడరూరల్ : ఖమ్మంలో బుధవారం జరగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గణపవరం, రెడ్లకుంటలో నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశం మొత్తం సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సభవైపే చూస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సర్పంచ్‌లు పొట్టా శ్రీవిజయకిరణ్, సాధినేని లీలాఅప్పారావు, గ్రామశాఖ అధ్యక్షులు ముడియాల వెంకట్‌రెడ్డి, పొట్టా సతీష్, మల్లెల పుల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ కామిశెట్టి నర్సింహారావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు. మంగళవారం ఆమె నేరేడుచర్లలోని బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు కట్టా లక్ష్మమ్మ, అబ్బాస్‌అలీ, కాటయ్యలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మార్కెండేయ, యామిని వీరయ్య, నాగండ్ల శ్రీధర్, సుందరయ్య, రమేష్‌బాబు తదితరులున్నారు.

‘కంటి వెలుగు’ను పకడ్బందీగా నిర్వహించాలి

- డీపీఓ యాదయ్య



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో కంటి వెలుగు క్యాంపు ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీపీఓ యాదయ్య



హుజూర్‌నగర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్



కోదాడరూరల్ : అడ్లూరులో వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

నేరేడుచర్ల : ప్రభుత్వం ఈనెల 19వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎన్.యాదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో గల ఐక్యాసాని కృష్ణకుమారి ట్రస్ట్ భవనంలో కంటి వెలుగు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ జయకుమారి, సర్పంచ్ సుంకర వాణి, ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, వైద్యాధికారి నాగిని, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు , ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమం

కోదాడరూరల్ : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని కాపుగల్లు పీహెచ్‌సీలో కంటి వెలుగుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో కంటి వెలుగుకు అన్ని వసతులను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రత్యేక బృందాలు ఈ కార్యక్రమాన్ని మానిటరింగ్ చేస్తాయని చెప్పారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమం మొదటగా ప్రారంభం కానున్న అడ్లూరులో క్యాంపు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, డాక్టర్ ధర్మతేజ, సాంబశివరావు, యాతాకుల మధుబాబు, డాక్టర్ దివ్య, హేమంత్ సుజాత, ఎంపీఓ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలో బుధవారం నుంచి జూన్ 19 వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ కె.వెంకారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అమరవరంలో కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను తహసీల్దార్ దామోదర్‌తో కలిసి వారు పరిశీలించి మాట్లాడారు. 18 సంవత్సరాల పైబడిన వారందరూ కంటి వెలుగు కేంద్రాలకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. కంటి వెలుగు శిబిరాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, ఎంపీఓ మౌలానా, సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ వెంకారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్‌లు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని పద్మశాలి కళ్యాణ మండపంలో కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజల క్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్‌రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ వి నాగేశ్వరరావు, అధికారులు షరీఫ్, యాకుబ్ పాషా, రజిత, ప్రభాకర్, పుష్ప, రంగారావు, రాజశేఖర్, హైమావతి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం మండలంలో..

మండల కేంద్రమైన చింతలపాలెం, కిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కంటివెలుగు కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ పరిశీలించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ ప్రేమ్‌సింగ్, సూపర్ వైజర్ రాజ్‌కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ఏర్పాట్ల పరిశీలన

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న కంటివెలుగు కార్యక్రమ ఏర్పాట్లను డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ నిరంజన్ మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట వైద్య సిబ్బంది డాక్టర్ ప్రేమ్‌సింగ్, వేణుకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ‘కంటి వెలుగు’

మఠంపల్లి : మండలంలో బుధవారం నుంచి జూన్ 19 వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌నాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రవికుమార్, నాగేంద్రమ్మ, పీహెచ్‌ఎస్ దయామణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



పాలకవీడు : శూన్యపహాడ్‌లో మహిళలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు



హుజూర్‌నగర్ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

పాలకవీడు : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని శూన్యపహాడ్ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతీలాల్ రూ. 10 వేల ఆర్థిక సాయంతో ఎంపీటీసీ కవిత నీమానాయక్ మంగళవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భీక్యా, చీనానాయక్, రాము వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా హుజూర్‌నగర్‌లోని గోవిందపురంలో వంగవీటి మోహన్‌రంగా యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం విజేతలకు బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి, వరలక్ష్మీనాగరాజు, శరణ్య చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ సాయి శరణి, రాయల వెంకటేశ్వరు, వార్డు పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలి



ఓపెన్ ఐస్ ట్రస్ట్ సభ్యులకు బీమా కార్డులు అందజేస్తున్న తపాలా అధికారి

హుజూర్‌నగర్ : తపాలా శాఖ ప్రవేశపెట్టిన బీమా (గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్) పాలసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ తపాల అధికారి రవి అన్నారు. పట్టణంలో బీమా చేయించుకున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు 20 మందికి మంగళవారం బీమా కార్డులు అందజేసి మాట్లాడారు. రూ.399 ప్రమాద బీమా పథకంలో యాక్సిడెంట్ డెత్ బెనిఫిట్, శాశ్వత పూర్తి వైకల్యం , శాశ్వత పాక్షిక వైకల్యం జరిగితే రూ.10 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఎడ్యుకేషన్ బెనిఫిట్ కింద పిల్లల చదువుకు రూ.లక్ష వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను, సభ్యులు ఇందిరా, ఉమ, మురళి, శ్రీనివాస్, రవీందర్, వెంకన్న, లక్ష్మణ్, శివ, దస్తగిరి, జానీ తదితరులు పాల్గొన్నారు.

టేబుల్, కుర్చీల బహూకరణ



కార్యాలయానికి టేబుల్, కుర్చీలు అందజేస్తున్న సత్యనారాయణ రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామ పంచాయతీలోని అభివృద్ధి కమిటీ కార్యాలయానికి ఆ గ్రామానికి చెందిన దొంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి మంగళవారం టేబుల్, కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అభివృద్ధి కమిటీ కార్యాలయం ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.